# రైల్వే సహాయం మంత్రి సోమన్నతో కొండ విశ్వేశ్వర్ రెడ్డి భేటీ



- చేవెళ్ల పార్లమెంట్ లో నెలకొన్న పలు సమస్యలపై సమావేశం

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్నటువంటి రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిల పనులు

వివరాలు 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP

శుక్రవారం 13, ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

- తలకొండపల్లి-మిడ్జిల్ ప్రధాన రహదారి ఇరువైపులా చెట్లు నరికివేత
- వాల్టా చట్టానికి తూట్లు పోడుస్తున్న ప్రవేటు కంపెనీ యాజమాన్యం
- పట్టించుకోని ఉన్నాతాధికారులు



తలకొండపల్లి ఫిబ్రవరి12 (ప్రజాజ్యోతి):అటవీ సంపద అంతరించిపోయి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తుంటే ప్రభుత్వాలు చెట్లు పెంచే కార్యక్రమాలు గ్రీన్ తెలంగాణ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అడవులు పెంచాలనే సంకల్పంతో ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు ప్రారంభించి కోట్ల రూపా యలు వెచ్చించి మొక్కలు నాటి వాటిని సంరక్షించడానికి ఎంతో కృషి చేస్తున్నాయి.ఈ తరుణంలో తలకొండపల్లి-మిడ్జిల్ ప్రధాన రహదారి వెంబడి రోడ్డుకు ఇరువైపులా 50 ఏళ్లకు పైబడి ఉన్న చెట్లను ప్రవేట్ యాజమాన్యం ఇష్టానుసారం చెట్లు నరికివేస్తూ తమ ప్రైవేట్ కంపెనీ బయోగ్యాస్ ప్లాంట్లు మరియు ఇతరేతర కార్యకలాపాలకు కరెంటు తీసుకపోవాలని ఉద్దేశంతో ఇలా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.ప్రభుత్వం చెట్లు నరికివేతకు గురి కాకుండా వాల్టా చట్టాలు తీసుకొచ్చాయి.ఈ చట్టానికి ప్రవేటు యాజమాన్యం తూట్లు పోడుస్తూ ఎక్కడికక్కడ చెట్లను నరకి వేస్తున్నారు.రోడ్డుకు ఇరువైపులా చెట్లు వృక్షాలుగా మారి బాటసారికి నీడలు,ఆక్సిజన్ వంటివి అందిస్తుంటే కొందరు తమ ప్రైవేట్ కంపెనీకి కరెంటు తీసుకపోవడ

వివరాలు9లో..

# శంషాబాద్ ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలి

- శంషాబాద్ ను జిహెచ్ఎంసిలో కలపడం వల్ల శంషాబాద్ ఉనికికే ప్రమాదం
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్
- శంషాబాద్ ను జిహెచ్ఎంసి లో కలపడం పై అభ్యంతర వ్యక్తం చేస్తూ శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు బిఆర్ఎస్ నాయకులు వినతి

వివరాలు3లో..



## ధనిక్ భారత్ మిషన్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద

వివరాలు3లో..





## శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవంలో పాల్గొన్నమాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వివరాలు7లో..

# 25 కోట్ల బిల్లులు చెల్లిస్తారా? రాజీనామా చేస్తారా?

మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డిని నిలదీసిన పాలసేకరణ చైర్మన్లు

ఎండి లింగారెడ్డి, డైరెక్టర్ రామ్ రెడ్డి వారించిన తగ్గేదేలే

అప్పుల ఊబిలో కూరుకుపోయిన మదర్ డైరీ సంస్థ

చైర్మన్ కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారంటూ ఆరోపణలు



వివరాలు8లో..

# రైల్వే సహాయం మంత్రి సోమన్నతో కొండ విశ్వేశ్వర్ రెడ్డి భేటీ

## - చేవెళ్ల పార్లమెంట్ లో నెలకొన్న పలు సమస్యలపై సమావేశం

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్నటువంటి రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిల పనులు సత్వరమే చేపట్టాలని కోరుతూ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి న్యూఢిల్లీలోని రైలు భవన్ లో రైల్వే మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి వి.సోమన్న తో సమావేశమయ్యారు. గత సంవత్సరం శంకరపల్లి ప్రాంతానికి విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి కూడా ఈ మేరకు వినతిపత్రం అందజేసినట్టు ఆయన వివరించారు. అదేవిధంగా నావంద్గి రైల్వేస్టేషన్ లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలు నిలపడానికి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సానుకూల ప్రతిపాదన పంపడం జరిగిందని,దానికి అనుగుణంగా రైల్వే బోర్డు ద్వారా తక్షణం హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలును ఆపడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ మేరకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ పట్టణంలోని జిల్లా కోర్టు వద్ద మరియు రామయ్య గూడా ప్రాంతాలలో ఉన్నటువంటి రైల్వే లెవెల్ క్రాసింగ్ ల వద్ద డిపిఆర్ లు



పూర్తయిన దృష్ట్యా ఆర్ఓబి,ఆర్ యు బి ల నిర్మాణానికి వెంటనే పనులు ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కొండకల్, ముబారక్ పూర్, మర్పల్లి, పాత శంకర్పల్లి, మొరంగుపల్లి, గేట్ వనంపల్లి, గొల్లగూడ, నావంద్గి, సిద్ధాంతి, శాతం రాయి, ఫతేపూర్ (ఎల్.హెచ్.ఎస్) ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరగా రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారు.

# పరిశ్రమల పనులు నిలిచివేత -- కార్మిక సంఘాల ఆగ్రహ ధ్వని..

## - చర్లపల్లి పారిశ్రామికవాడలో దేశవ్యాప్త సమ్మె ప్రభావం..



**చర్లపల్లి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపుతో గురువారం చర్లపల్లి పారిశ్రామికవాడ స్తంభించింది. వివిధ పరిశ్రమలకు చెందిన కార్మికులు, కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, స్కీం వర్కర్లు పెద్దఎత్తున సమ్మెలో పాల్గొని నిరసన ర్యాలీలు నిర్వహించారు. పలుచోట్ల పని నిలిపివేతతో పారిశ్రామిక కార్యకలాపాలు పూర్తిగా ప్రభావితమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు, మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులను దెబ్బతీసే విధంగా ఉన్నాయని విమర్శించారు. విద్యుత్ (సవరణ) బిల్లు--2025, వి.బి.జి--రామ్ జి చట్టం, నూతన జాతీయ విత్తన చట్టం, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం ఎఫ్డీఐ నిర్ణయాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కనీస వేతనాన్ని రూ. 26,000గా నిర్ణయించాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి హక్కులు కల్పించాలని, కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని నాయకులు కోరారు. ఎం.వి. యాక్ట్--2019లోని ఇబ్బందికర నిబంధనలను సవరించాలని కూడా డిమాండ్ చేశారు. "పోరాడితే పోయేదేమీ లేదు... బానిస సంకెళ్లు తప్ప" అంటూ కార్మికులు నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. సమ్మె శాంతియుతంగా కొనసాగినట్లు సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు బి.వి. సత్యనారాయణ, సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు ఎం. శ్రీనివాస్ రావు, కొండల్ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు శంకర్ రావు, నర్సింహా, ఐఎఫ్టీయూ నాయకులు శివబాబు తదితరులు పాల్గొన్నారు. వివిధ సంస్థల యూనియన్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు సమ్మెలో భాగస్వాములయ్యారు.



# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఘనంగా నిర్వహించిన అంకుర హాస్పిటల్

## - యువ క్యాన్సర్ యోధులను సన్మానించిన అంకురా హాస్పిటల్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహిళలు,పిల్లల కోసం హైదరాబాద్లోని అంకురా హాస్పిటల్ యువ క్యాన్సర్ బాధితుల కోసం ప్రత్యేక వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో క్యాన్సర్తో పోరాడి కోలుకున్న పిల్లలు,వారి తల్లిదండ్రులు మరియు వైద్యులు పాల్గొని,చిరునవ్వులు, ప్రోత్సాహం,ఆశతో నిండిన క్షణాలను పంచుకున్నారు. యువ క్యాన్సర్ యోధుల ధైర్యాన్ని గౌరవించడంతో పాటు,సకాలంలో చికిత్స మరియు భావోద్వేగ మద్దతుతో కోలుకోవడం సాధ్యమని కుటుంబాలకు గుర్తు చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆసుపత్రి ఆంకాలజీ,హెమటాలజీ విభాగం తెలిపింది. ప్రపంచ ఆరోగ్య అంచనాల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది పిల్లలు క్యాన్సర్తో బాధపడుతున్నారు. అయితే ముందస్తు గుర్తింపు,ఆధునిక వైద్య చికిత్సలతో బాల్య క్యాన్సర్ మనుగడ రేట్లు గణనీయంగా మెరుగుపడ్డాయని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆంకాలజిస్ట్ & హెమటాలజిస్ట్ డా. శ్రీకాంత్ మార్దా మాట్లాడుతూ...పిల్లలలో క్యాన్సర్ సవాలుతో కూడుకున్నదే అయినా,చాలా చిన్ననాటి క్యాన్సర్లను ముందుగానే గుర్తిస్తే పూర్తిగా చికిత్స చేయవచ్చు. నిరంతర జ్వరం,అసాధారణ వాపు, వివరించలేని గాయాలు,బరువు తగ్గడం లేదా దీర్ఘకాలిక అలసట వంటి లక్షణాలను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకూడదు,అన్నారు. వేడుకలో మ్యాజిక్ షోలు,స్టాండ్-అప్ కామెడీ, ఆటలు,కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించగా, పిల్లలకు బహుమతులు అందజేశారు. ఆసుపత్రి వాతావరణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది. కోలుకోవడంలో మానసిక ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని చైల్డ్ అండ్ అడోలసెంట్ సైకియాట్రిస్ట్ డా. స్నేహ కులకర్ణి తెలిపారు. తీవ్రమైన చికిత్సలు పిల్లలతో పాటు మొత్తం కుటుంబంపై భావోద్వేగ ప్రభావం చూపుతాయి. మానసిక సంరక్షణ వైద్యంలో అత్యవసర భాగం. సానుకూల వాతావరణం పిల్లల్లో ధైర్యాన్ని పెంపొందిస్తుంది,అన్నారు. తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకుంటూ అంకురా హాస్పిటల్ అందించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశాన్ని వారు ఆశ మరియు సంకల్పభావం నిండిన వేడుకగా అభివర్ణించారు. వైద్య చికిత్సతో పాటు భావోద్వేగ శ్రేయస్సు మరియు దీర్ఘకాలిక మద్దతుపై దృష్టి సారించే సమగ్ర క్యాన్సర్ సంరక్షణకు అంకురా హాస్పిటల్ నిరంతర నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది.

# గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం..!

## - సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్

**నందిగామ, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):** సిడి తండాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ అన్నారు. గురువారం మండలంలోని సిడి తండాలో 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. పారిశుధ్య కార్మికులతో నిత్యం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్ నాయక్, శ్రీను, వార్డు సభ్యులు మాధవి లక్ష్మణ్ నాయక్, రాజేష్, బుజ్జి, శాంతి, రవి తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన గుర్ల తిరుమలేష్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** నా జన్మదిన సందర్భంగా నంది నగర్ లో మాజీ మంత్రి కేటీఆర్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... భవిష్యత్తులో పార్టీ కి మీలాంటి యువకులు దే ప్రధాన పాత్ర ఉంటుందని రానున్న రోజుల్లో మంచి మంచి అవకాశాలు మీలాంటి యువకులకే ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వాలా హరీష్ రావు మల్లారెడ్డి. సంగారెడ్డి శ్రీనివాస్ గౌడ్ యాదగిరి సాగర్ సోమేశ్వర్ రెడ్డి ప్రసాద్ బాబు మల్లేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పడకల్ గ్రామానికి నూతన సర్పంచ్ వరాల జల్లు



**తలకొండపల్లి ఫిబ్రవరి12 (ప్రజాజ్యోతి):** గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతామని పడకల్ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామపంచాయతీ వద్ద నూతన పాలకవర్గం మొదటి గ్రామ సభ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామ సభలో తీర్మానం చేసి గ్రామ ప్రజలకు 5సంవత్సరాలు ఇంటి ట్యాక్సీ,నల్ల బిల్లులను గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి తన సొంత డబ్బులతో కడతామనీ హామీ ఇచ్చి రూ. 1లక్ష50వేల రూపాయల చెక్కును మండల పంచాయతీరాజ్ అధికారి లక్పతి నాయక్,గ్రామపంచాయతీ సెక్రెటరీ మంద కుమార్కి గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జినుకుంట్ల రాఘవేందర్,వార్డు సభ్యులు జోగు విజయ్,జిల్లెల్ల సువాసిని,లట్టుపల్లి వసంత రంగారెడ్డి,అబ్దుల్ వాజిద్,బురిగళ్ల రాధిక రమేష్,బండగాళ్ల చెందు,చెవిటి విమలమ్మ,జనిగే నర్సింహా,చెవిటి విజయ్ మరియు గ్రామ ప్రజలు,నాయకులు తదితరులున్నారు.

# మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికుల శ్రమ దోపిడీ సాధనాలే

## -ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య

## -దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా శంషాబాద్ లో విజయవంతం

## -పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నెపు ప్రభు




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)** మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికుల శ్రమ దోపిడీ సాధనాలే అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఓరుగంటి యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో అమల్లో ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం కార్మిక ద్రోహ చర్య అని అన్నారు. కార్మికుల శ్రమశక్తిని యజమానులు ఇష్టానుసారంగా దోపిడీ చేయడానికి బీజేపీ ప్రభుత్వం ఈ లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని విమర్శించారు. పని గంటలను రోజుకు 8 గంటల నుండి 12 గంటలకు పెంచడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా రూపొందించిన లేబర్ కోడ్లు కార్మికుల జీవన భద్రతను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. కాబట్టి వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు కార్మికుల పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, భవన నిర్మాణ కార్మికసంగం రాష్ట్ర నాయకులు శంషాబాద్ మండల కారదర్శి నర్సింహ, సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్,ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిరక రాజు, సీఐటీయూ మండల కార్యదర్శి కొత్తపల్లి మల్లేష్ దర్శన్ భవన నిర్మాణం కార్మిక సంగం మండల కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక దేవాలయ వార్షికోత్సవం పాల్గొన్న స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి)** జీడిమెట్ల కోణార్క్ హాస్పిటల్ ఎదురుగా సోనా బను మోహన్ గేటెడ్ కమ్యూనిటీ వారి ఆహ్వానం మేరకు వినాయకుడు ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఆ వినాయకుడి కి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు అదె విధంగా ఆలయం ప్రాంగణంలో నిర్వహించిన హోమం మరియు ఇతర పూజ కార్యక్రమాల్లో సైతం పాల్గొన్నారు అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారుఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సభ్యులు పి. నరసింహారెడ్డి, కోరే ఆనంద్, రాయపు రెడ్డి, వెంకటేష్, కిరణ్ కుమార్ ఇతర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుల నర్సారెడ్డి బాల్ రెడ్డి, సొమ్మన్న శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి బాల్ రెడ్డి మరియు సొమ్మన్న శ్రీధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలుబౌరంపేట్ జన్నరం లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెంబడి మల్ల రెడ్డి,బొంగునూరి కిషోర్ రెడ్డి,కావాలి గణేష్,మైసిగారి శ్రీనివాస్,సిద్దనోల సంజీవరెడ్డి, నాగిరెడ్డి,నగేష్ రెడ్డి,ఆకుల హరికిరణ్ , సల్మాన్ రాజ్ , రాజు గౌడ్ , రాజు చారి , కరన్ , చందు ,నర్సింహా రెడ్డి, నాగేంద్ర, హరి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కష్టాలు పట్టని కసాయి ప్రభుత్వం

### ఆటో డ్రైవర్లు సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న సందర్భంలో ఏఐటియుసి నాయకులు




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి)** దేశవ్యాపిత కార్మికుల సార్వత్రిక సమ్మెలో భాగంగా రంగారెడ్డి నగర్ లోని ఆటో డ్రైవర్లు సచందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం ట్యాక్సీలు కట్టి ఆటోలు క్యాబ్లు నడిపిస్తుంటే ఎలాంటి ట్యాక్సీలు కట్టకుండా ఎలాంటి రక్షణ లేకుండా బైక్ రైడ్ చేయడం వల్ల వేలకువేలు ట్యాక్సీలు కట్టి మేము బతుకుదెరువుకై బండ్లు కొంటుంటే ఎలాంటి ట్యాక్సీలు కట్టకుండా లక్షల జీతాలు తీసుకునే సాఫ్ట్వేర్ ఉద్యోగులు కూడా ఓలా ఉబర్ ర్యాపిడో బైక్ సర్వీసులు చేస్తే మాపరిస్థితి ఏంటి అని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకొని ఆటో ఒ క్యాబ్ డ్రైవర్లకు న్యాయం చేయాలని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక హక్కులను కాలరాసే విధానాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి క్యాబ్ డ్రైవర్ యూనియన్ ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాస్ , సిపిఐ నాయకులు ప్రవీణ్,ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు యూసుఫ్ ,మస్తాన్,జహంగీర్,రాజు,బాలకృష్ణ,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శంషాబాద్ ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలి

- శంషాబాద్ ను జిహెచ్ఎంసిలో కలపడం వల్ల శంషాబాద్ ఉనికికే ప్రమాదం
----బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్
- శంషాబాద్ ను జిహెచ్ఎంసి లో కలపడం పై అభ్యంతర వ్యక్తం చేస్తూ శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు బిఆర్ఎస్ నాయకులు వినతి



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శంషాబాద్ జోన్ ను జిహెచ్ఎంసి లో కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ శంషాబాద్ ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూప్రభుత్వం జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్‌లుగా విభజిస్తూ శంషాబాద్ జోన్‌ను హైదరాబాద్‌లో విలీనం చేస్తూ +ా. వీం. చీశీ. 55 ఇష్యూ చెయ్యడం అయినది. ఈ నిర్ణయాన్ని శంషాబాద్ ప్రాంత ప్రజల తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. శంషాబాద్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న



ప్రాధాన్య ప్రాంతం అన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, పారిశ్రామిక అభివృద్ధి, రవాణా సౌకర్యాలు వంటి అనేక కీలక అంశాల దృష్ట్యా ఈ ప్రాంతానికి ప్రత్యేక పరిపాలనా వ్యవస్థ అవసరం ఉందన్నారు. శంషాబాద్ జోన్‌ను హైదరాబాద్‌లో విలీనం చేయడం వలన స్థానిక అవసరాలు, సమస్యలు మరియు అభివృద్ధి ప్రాధాన్యతలు సరైన రీతిలో ప్రతిబింబించే అవకాశాలు తగ్గిపోతాయి అన్నారు. కాబట్టి, జీహెచ్ఎంసీ పరిధిలోని శంషాబాద్ జోన్‌తో పాటు రంగారెడ్డి జిల్లా పరిధిలోని సమీప ప్రాంతాలను కలిపి ప్రత్యేకంగా శంషాబాద్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయవలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. దీనివల్ల ప్రాంతీయ అభివృద్ధి సమతుల్యంగా సాగి, ప్రజలకు సమర్థవంతమైన, వేగవంతమైన పౌరసేవలు అందే అవకాశం ఉంటుందన్నారు. ప్రజాభిప్రాయం లేకుండా శంషాబాద్ జిహెచ్ఎంసి లో ఎలా కలుపుతారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచించి శంషాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ సభ్యులు కొలన్ ప్రదీప్ రెడ్డి, చిన్నగండు రాజేందర్,కొనమొళ్ళ శ్రీనివాస్,మల్లేశ్, వెంకట్ రెడ్డి,పరమేశ్వరి, హన్మంత్ ముదిరాజ్,రాచమళ్ళ జయసింహ,గుంటి చరణ్,రాఘవేందర్ రెడ్డి,గౌస్ పాషా,సర్తాజ్ ఫాతిమా,శ్రీకాంత్ యాదవ్,చంద్రశేఖర్ యాదవ్,గుంటి బాలు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

-- సిఐటియు జిల్లా నాయకుడు నీరటీ మల్లేష్
-దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శంషాబాద్ లోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు నీరటీ మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు సమ్మె,దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు నీరటీ మల్లేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులందరూ సమ్మెలో పాల్గొని మోడీ చేసిన కార్మిక విధానాలను బయట పెట్టేందుకు అందరూ కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమయ్యారు. ఇప్పుడైనా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన అన్నారు. కార్మికులకు ఒరిగింది ఏమీ లేదు వాళ్ళ బ్రతుకులు నిర్వీర్యం చేయడం తప్ప ఇది గొప్ప పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండేవే తప్ప ఈ ప్రభుత్వాన్ని నమ్ముకున్న పేద ప్రజలు కార్మికులు రోడ్డునపడి లబోదిబో మొత్తుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అందుకని ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందులో కనీస వేతనం అడిగే హక్కు పోతుంది ఈఎస్ఐ పిఎఫ్ సెలవు దినాలు పనిగంటలు యూనియన్ పెట్టుకునే హక్కు లాంటిది ఇవన్నీ ఈ కోడ్ ల ద్వారా పోతాయి అందుకని ఎవరిని నష్టం చేయకుండా ముందుగా ఉన్న లేబర్ చట్టాలను అలాగే ఉంచి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రైతు సంఘం జిల్లా నాయకుడు విక్రమ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు చందు, సిఐటియు మండల నాయకుడు దర్శన్, సిఐటియు శ్రామిక మహిళ నాయకురాలు లత, స్వప్న, మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గణేష్, అంగన్వాడి జిల్లా నాయకులు మండల నాయకులు మల్లేశ్వరి, నళిని, ప్రభావతి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొత్తపల్లి మల్లేష్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మధ్యాహ్న భోజనం కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ధనిక్ భారత్ మిషన్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్లోని పద్మావతి కన్వెన్షన్ లో ధనిక్ భారత్ మిషన్ ఆధ్వర్యంలో హైస్కూల్ మరియు ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రత్యేక కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి బి. ఆర్. ఎస్. ఎల్పీ విప్, ఎమ్మెల్యే శ్రీ కె. పీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు సరైన మార్గదర్శకత్వంతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చని తెలిపారు. చిన్న వయసులోనే లక్ష్య నిర్ధారణ చేసుకుని కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవడం సులభమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు 10వ తరగతి పరీక్షల భయం (ఎక్సమ్ అంక్సిటీ)ను ఎలా అధిగమించాలి, పదవ తరగతి అనంతరం సరైన కెరీర్ మార్గం ఎంపిక, పరీక్షలకు సన్నద్ధమయ్యే విధానాలు, ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ తర్వాత అకాడమిక్ ప్రణాళిక, ఇంజనీరింగ్ మరియు వైద్య రంగాలలో అవకాశాలు, పోటీ పరీక్షలకు అనుసరించాల్సిన వ్యూహాలపై నిపుణులు అవగాహన కల్పించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా విద్యారంగానికి తనవంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ జెమినీ కుమారి, మోటివేషనల్ స్పీకర్ బాలలత మల్లవరపు, ట్రస్మా అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ ఆంజనేయులు, ట్రస్మా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్, చైర్మన్ కోలా వెంకటేష్ ముదిరాజ్, దయాకర్, వివిధ పాఠశాలల



కరెస్పాండంటులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక నాయకులు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ విజయ్ రామ్ రెడ్డి, విజయ్ రామ్ రెడ్డి, కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, అజయ్ ప్రసాద్, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, ఇమ్రాన్ బేగ్, శివ నాయక్, తారా సింగ్, మహేష్, చందు గౌడ్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, మాక్సూద్ భాయ్, వేణు యాదవ్, సిద్ధికి, అబ్దుల్ వహీద్, ఆరవ సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

**-లేబర్ కోడ్ లకి వ్యతిరేకంగా**

**జాతీయ రహదారిపై రాస్తారోకో**

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి**




**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)** నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలని మానుకోవాలని పిడిత ప్రజలకి మేలు చేసే విదంగా పరిపాలన చేయాలనీ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు.కార్మిక,ప్రజా పోరాటాల ద్వారా సాధించిన పాత కార్మిక చట్టాలనే అమలు చేయాలనీ కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలనీ కేంద్ర రాష్ట్ర,కార్మిక సంఘాల పిలుపులో భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన గురువారం నాడు రావి నారాయణ రెడ్డి ఫేజ్ 2 సిపిఐ పార్టీ కార్యాలయం నుండి 400 మంది అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం విజయవాడ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు.మతం పేరుతో రాజకీయం చేస్తున్న మోడీ ప్రభుత్వం నిరుపేద మరియు మధ్యతరగతి ప్రజలకి వ్యతిరేకంగా అంబానీ,అదాని అనుకూలంగా పరిపాలన చేస్తు కార్మికులకు,కర్శకులకి వ్యతిరేకంగా నిర్ణయాలు చేస్తున్నారని మండిపడ్డారు.పాత కార్మిక చట్టాలు కార్మికులకి సంక్షేమం అందిస్తే కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు మాత్రం పెట్టుబడు దారులకి లాభాలు తెచ్చి పెట్టె విదంగా ఉన్నాయని అందుకే కార్మిక లోకం అంత దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేస్తున్నారని అన్నారు.గ్రామ ప్రజలకి చేరువైన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తిరిగి అమలు చేయాలనీ,నా×జ లో విదేశీ పెట్టుబడులని అనుమతించకూడదని డిమాండ్ చేశారు.నిరసన కారణంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి పోలీసులకి సిపిఐ నాయకులకి మధ్య కాసేపు తోపులాట జరిగింది.నాలుగు నల్ల చట్టాలని రద్దు చేయకపోతే నిరంతరం కార్మిక వర్గం అంత కేంద్ర ప్రభుత్వ విధానాలకి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్,మెట్టు మండల కార్యదర్శి కేతారాజు నర్సింహ,బిఓసి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్,మహిళా సంఘం నాయకులు అరుణ,పొన్నాల యాదగిరి,సైదులు ముదిరాజ్,బిఓసి నాయకులు డావుల రాములు,రమేష్ నాయక్,రవి,ఈశ్వరయ్య,యాదగిరి, కారంపొడి నర్సింహా,మధు, ననే షాప్, ఉప్పలయ్య,పేరాల గోపి,అశోక్,శోభన్,లక్ష్మి,ప్రియా, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోలిపోతున్న రంగారెడ్డి జిల్లాను కాపాడాలి

**హైదరాబాద్ వద్దు రంగారెడ్డి జిల్లా మున్సిపల్**

**కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలి**

**ఎంతోమందికి రాజకీయ భవిష్యత్తును ఇచ్చిన రంగారెడ్డి జిల్లా**

**రంగారెడ్డి జిల్లాను కార్పొరేషన్ గా ఏర్పాటు**

**చేయకపోతే మరో తెలంగాణ ఉద్యమం**

**మహేశ్వరాన్ని మరో పాత బస్తిగా మార్చే కుట్ర**

**శంషాబాద్ ఎల్బీనగర్ రాజేంద్రనగర్ లో 45 డివిజన్లు**

**కలిపి రంగారెడ్డి జిల్లా కార్పొరేషన్ లో ఏర్పాటు చేయాలి**

**రాజకీయాలకు అతీతంగా జెపసి ఏర్పాటు చేసి ప్రజా ఉద్యమం చేస్తాం**

**బడంగ్ పేట బిజెపి మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటారెడ్డి**




**మ హేశ్వరం, ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా ఎంతోమంది రాజకీయ నాయకులను తయారు చేసి ఎంతోమంది రాజకీయ భవిష్యత్తులో నిలిపిన రంగారెడ్డి జిల్లా ఉనికి కూలిపోవడం చాలా బాధాకరంగా ఉందని బడంగ్ పేట బిజెపి మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటారెడ్డి అన్నారు. బడంగ్ పేట బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లా ఎంతగానో ఆర్థికంగా రెవిన్యూ సంపాదించి పెట్టిన రంగారెడ్డి జిల్లా అదేవిధంగా జిల్లా నుండి ఎంతోమంది అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నాయకులను తయారు చేసి వారి భవిష్యత్తును ఇచ్చి ఎంతోమంది జిల్లా నుండి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన రంగారెడ్డి జిల్లా నేడు ఉనికి కూలిపోవడం పట్ల వెంకటరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా పేరు లేకుండా చేస్తూ హిందువులను దెబ్బతీసే విధంగా మహేశ్వరంలో ఉన్న జిహెచ్ఎంసి డివిజన్లు అన్ని హైదరాబాదులో కలపడం దారుణమైన విషయమని భవిష్యత్తులో వెంటనే ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను రద్దు చేసి శంషాబాద్ లో ఉన్న 17 డివిజన్లు ఎల్బీనగర్ లో ఉన్న 24 డివిజన్లు రాజేంద్రనగర్ లో ఉన్న 4 డిజైన్లు కలిపి రంగారెడ్డి జిల్లా మహా కార్పొరేషన్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కితీసుకోకపోతే పార్టీలకు అతీతంగా జేఏసీ ఏర్పాటు చేసి మరో తెలంగాణ ఉద్యమాన్ని చేయాల్సి వస్తుందని వెంకటారెడ్డి హెచ్చరించారు. ఆదిభట్ల, బాలాపూర్ బడంగ్ పేట మీర్పేట తుక్కుగూడ శరవేగంగా అభివృద్ధి చెందుతూ దూసుకుపోతున్న తరుణంలో ఈ ప్రాంతాలను జిహెచ్ఎంసిగా ఏర్పాటు చేసి హైదరాబాద్ పాత బస్సులో కలిపి ఇక్కడ ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజా అభిప్రాయ సేకరణ చేయకుండా, ప్రతిపక్షాల పార్టీలు నాయకుల అభిప్రాయాలు తీసుకోకుండా రాత్రికి రాత్రి దొడ్డి దారిన ప్రభుత్వం శంషాబాద్ జోను హైదరాబాద్ జిహెచ్ఎంసి జోన్లో కలపడం బిజెపి పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వెంకటరెడ్డి అన్నారు. ప్రశాంతంగా ఉన్న మహేశ్వరంలో బర్మా దేశస్థులు బంగ్లా దేశస్తులు ఉగ్రవాదులకు అడ్డగా చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. మరో తెలంగాణ ఉద్యమం మాదిరిగా మహేశ్వరం నియోజకవర్గంలో నుంచి ఉద్యమం మొదలవుతుందని పార్టీలకు అతీతంగా ప్రజల మద్దతుతో జెఏసి ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకటిస్తామని వెంకటారెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా మహా కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ మరో తెలంగాణ ఉద్యమంగా మొదలవుతుందని వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బడంగ్ పేట మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటారెడ్డి, మీర్పేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి,ముఖేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు ఏనుగు రాంరెడ్డి, సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, భీమ్ రాజ్, రవికాంత్ గౌడ్, ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**- మియాపూర్ ట్రాఫిక్ ఏసిపి ఎం ఆదిమూర్తి**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఎం. ఆదిమూర్తి తెలిపారు.ఆయన ఆధ్వర్యంలో మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆర్. విద్యాసాగర్ రెడ్డి, ఎస్ఐ గాల్వ రాములు, ఏఎస్ఐ మల్లయ్య, సిబ్బంది ఆర్సీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను గుర్తించి ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా హెల్మెట్‌లు ధరించిన ద్విచక్ర వాహనదారులు, సరైన నంబర్ ప్లేట్లు, రియర్ వ్యూ మిర్రర్లు కలిగిన వాహనాలు, సీటుబెల్టులు వాడుతున్న వారిని పోలీసులు ఆపి అభినందించారు. అలాగే సరైన యూనిఫాంలో ఉన్న ఆటో డ్రైవర్లను కూడా ప్రశంసించారు.ట్రాఫిక్ నియమాలను బాధ్యతాయుతంగా పాటిస్తున్న వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసి ఏసీపీ అభినందనలు తెలిపారు.రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం, నియమాలను స్వచ్ఛందంగా పాటించే పౌరులను ప్రోత్సహించడం ద్వారా సురక్షిత రవాణా సంస్కృతిని పెంపొందించడం లక్ష్యమని ఏసీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ట్రాఫిక్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఘన సన్మానం

**- గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం**



**యాచారం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని అధికారులు అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామాల సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో గ్రామాల సర్పంచ్ లకు అధికారులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మానానంతరం సర్పంచ్ లంతా పరిచయం చేసుకున్నారు. గ్రామాల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని సర్పంచులు కోరారు. పరస్పర సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో పురోగమిస్తాయని ఇందుకు అధికారుల తోడ్పాటు అవసరం అన్నారు. గ్రామాలను ఆదర్శవంతంగా నిలపాలని సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులు ఆకాంక్షించారు. ప్రధానంగా గ్రామాల్లో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చేలా చూడాలని కోరారు. అధికారులు, సర్పంచులు సమన్వయంతో గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తామని అధికారులు, సర్పంచులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప, సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత, సూపరింటెండ్ శైలజ, పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులతో పాటు సర్పంచులు పాల్గొన్నారు.

# శిల్పారామములో చేనేత హస్తకళ ఉత్పత్తుల మేళ కూచిపూడి నృత్యం



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** శిల్పారామం మాదాపూర్ లో తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత పెంపొందించడానికి తెలంగాణ ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్,సావిత్రి భాయ్ విమెన్ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యయస్థాపకురాలు బెల్లం మాధవి ఆధ్వర్యం లో మహిళా పారిశ్రామిక వేత్తల చేనేత హస్తకళ ఉత్పత్తుల మేళ గురువారం నుండి వారం రోజులు నిర్వహించడం జరుగుతుంది.ఇందులో భాగంగా కాటన్,సూపర్ నెట్,కోట సారీస్,చందేరీ సారీస్,జ్యూట్ బాగ్స్,అరటినార చీరలు,బొమ్మలు, అంబ్రోదిరీ బ్లౌస్స్,కార్పెట్స్ మొదలైన స్టాల్స్ మహిళల కోసం ఏర్పాటు చేయడం జరిగాయి.జంటనగరాల మహిళలు అధిక సంఖ్యా లో పాల్గొని ప్రోత్సహించాలని కోరారు.సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అంజలి నాట్యాలయం గురువు హంస వేణి,శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.



# అశ్రు నయనాల మధ్య రొండా మల్లారెడ్డి అంత్యక్రియలు



**మేడ్చల్, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):** పూడూరు–కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రొండా మల్లారెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు,టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,ఏఐసీసీ కార్యదర్శి రుద్ర సంతోష్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీసరీ మహిపాల్ రెడ్డి,రెడ్డెంగారి నవీన్ రెడ్డి,గంగపుత్ర నర్సింగరావు హాజరై వారి మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్. మల్లారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. పార్టీకి కష్ట కాలంలో అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి కృషి చేసిన మల్లారెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వీరితో పాటుగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్ ఏర్పాటుకు ఆర్. మల్లారెడ్డి విశేషంగా సేవలు అందించారని కొనియాడారు. తన సొంత నిధులతో గ్రామంలో శ్రీహరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయం,శివాలయం నిర్మించిన ఘనత మల్లారెడ్డికి దక్కుతుందని కొనియాడారు. అదేవిధంగా గోసాయిగూడ గ్రామంలోని శ్రీ భూ లక్ష్మమ్మ ఆలయానికి తనవంతు సహకారం అందించారు. అంతేకాకుండా పూడూరు జెడ్పీహెచ్ ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో శ్రీ సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక సేవా రంగంలో ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ తమిళనాడులోని ఏషియా వెదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ 2022 సంవత్సరంలో గౌరవ డాక్టర్ రేటుతో సన్మానించిందని తెలిపారు. పలువురు ఆర్. మల్లారెడ్డినితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అంత్యక్రియలను గ్రామస్తుల అశ్రునయనాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్,మండల అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,రమణారెడ్డి,మాజీ సర్పంచులు ఎన్. నర్సింహా రెడ్డి,సురేందర్ ముదిరాజ్,దుద్దు సంజీవ రావు,కోలా స్రవంతి వెంకటేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు,మాజీ కౌన్సిలర్లు సాయిపేట శ్రీనివాస్,రామన్నగారి మణికంఠ గౌడ్,జకట దేవ,ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి,నాయకులు బాల్ రెడ్డి,సింగరేణి పోచయ్య,సారా ముత్యాల గౌడ్,అక్రమ పాషా,సింగిరెడ్డి నరేందర్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,గ్రామస్తులు,కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# అపూర్వ సమ్మేళనం

## - 36 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



**చేవెళ్ల, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** మూడు దశాబ్దాల అనంతరం పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికకు ఖానాపూర్ గ్రామ సమీపం లోని ఓ ఫామ్‌హౌస్ వేదికైంది. చేవెళ్ల మండలం ఆలూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989--1990 బ్యాచ్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయంగా ఒకేచోట చేరి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. చాలా ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న సహపాఠులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఉద్యోగ, వ్యాపార రీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు దశాబ్దాల తర్వాత కలవడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రస్తుతం ఎవరు ఏం చేస్తున్నారు, వారి కుటుంబ పరిస్థితులు, పిల్లల చదువులు వంటి విషయాలను పరస్పరం అడిగి తెలుసుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఆటపాటలతో కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గిరిధర్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు మనోహర్ రావు, తెలుగు ఉపాధ్యాయులు సాయన్న, పీఈటీ కిష్టయ్యలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గురువులు, పూర్వ విద్యార్థులు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. భోజన ఏర్పాట్లు చేసిన పూర్వ విద్యార్థి రాంరెడ్డి ను, అలాగే ఈ సమ్మేళనం విజయవంతం కావడానికి చొరవ తీసుకుని శ్రమించిన జంగయ్య, పెద్దోళ్ల ప్రభాకర్, రవీందర్, మల్లేశం, వీరాంజనేయులు, పరమేశ్వర్, శ్రీనివాస్, నాగేష్, వీరెందర్, బాల్‌రాజ్లను నాటి ఉపాధ్యాయులు, తోటి పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

# సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత

## - జిల్లా గవర్నర్ డా. జి. మహేంద్ర కుమార్ రెడ్డి, ఎంఈఓ చాంప్ల నాయక్.







**తలకొండపల్లి ఫిబ్రవరి12 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశాలు ఉంటాయని జిల్లా గవర్నర్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి,తలకొండపల్లి విద్యా అధికారి ఎంఈఓ చాప్ల నాయక్‌లు అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలలో గురువారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఎర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి హాజరై ఎంఈఓ చాప్ల నాయక్,తలకొండపల్లి గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,లయన్స్ క్లబ్ సభ్యులు మరియు అక్షర పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ మరియు పాఠశాల యాజమాన్యంతో కలిసి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా గవర్నర్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి,తలకొండపల్లి విద్యా ఆధికారి ఎంఈఓ చాప్ల నాయక్‌లు మాట్లాడుతూ... విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు. విద్యార్థి దశలో శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో ఈ విజ్ఞాన ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయనన్నారు. ఈ ఆధునిక కాలంలో ఎంతో విజ్ఞన ప్రగతి జరిగినప్పటికీ ఇంకా కొన్ని మూఢ నమ్మకాలు సమాజంలో ఉన్నాయని,అవి బాల్యంలోనే పిల్లలకు మూఢ నమ్మకాలు అని అర్థమయ్యేలా చేయగలిగేవి ఈ సైన్స్ ఫెయిర్ లని తెలిపారు. వీటి ద్వారా హేతుబద్ధత పెరిగి పిల్లల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్ ను వరుసగా అక్షర పాఠశాలలో పదోసారి నిర్వహిస్తున్న అక్షర పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. అలాగే విద్యార్థులు పర్యావరణం,గ్లోబల్ వార్మింగ్,వరద హెచ్చరికలు, నీటి సుద్దీకరణ,వ్యర్థాల నిర్వహణపై ప్రదర్శనలు ఏర్పాటు చేశారని అభినందించారు. విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రదర్శన అద్భుతంగా ఉందని విద్యార్థులను పలువురు అభినందించారు. అనంతరం సైన్స్ ఫెయిర్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు,సర్టిఫికేట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, పి. డి. జి చెన్నకిషన్ రెడ్డి,క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య,కేబినెట్ ట్రెజరర్ బి. ఆర్ రాంరెడ్డి,జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య,పి. ఆర్. కె నాగరాజు,గంప శ్రీను,కండె ఓంకారం,జూలూరి రమేష్,జి శ్రీనివాస్ రెడ్డి,చేగూరి వెంకటేష్,జల్కం రమేష్,పిప్పళ్ల వెంకటేష్,గూడ రాజు,రావుల కుమార్ గౌడ్,జహంగీర్ ఆలీ,ఆప్టోమెట్రిస్ట్ రాజేందర్,లయన్స్ క్లబ్ పి. ఆర్. ఓ పాషా మరియు ట్రస్మా ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్,గోలి శ్రీనివాస్,రమేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

# ఉద్రిక్తతలు నడుమ శివాజీ విగ్రహం తొలగింపు

**రాత్రికి రాత్రి పర్మిషన్ లేకుండా శివాజీ విగ్రహం ఏర్పాటు పట్ల దళితుల ఆందోళన**

**శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడంతో అడ్డుకున్న దళిత సంఘం నాయకులు**

**అంబేద్కర్ విగ్రహం పక్కన శివాజీ విగ్రహం పెట్టడం తప్పు అంటూ ప్రశ్నించిన బీజేపీ హిందూ సంఘాల నాయకులు**

**శివాజీ విగ్రహం తొలగించే సమయంలో ఉద్రిక్తత**

**విగ్రహం తొలగించే సమయంలో అడ్డుకున్న బీజేపీ నాయకులపై లాఠీ ఛార్జ్ చేసిన మహేశ్వరం పోలీసులు**

**అందరి నిర్ణయం తీసుకొని ఈనెల 20న మళ్లీ శివాజీ విగ్రహం ఏర్పాటు**



**మహేశ్వరం ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఉద్రిక్తతలు నడుమ శివాజీ విగ్రహం తొలగించారు. మహేశ్వరం మండల కేంద్రంలోని రాత్రికి రాత్రి రెండు గంటల సమయంలో మహేశ్వరం పోలీస్ స్టేషన్ ముందు ఉన్న అంబేద్కర్ చౌరస్తాలో మహేశ్వరం హిందూ సంఘాలు బిజెపి నాయకులు శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. ఇవి విగ్రహాన్ని బిజెపి నాయకులు శివాజీ విగ్రహాన్ని తీసుకువచ్చి చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, విగ్రహాలు పక్కన పెట్టడంతో దళిత సంఘం నాయకులు, అంబేద్కర్ అభిమాన నాయకులు అందరూ హుటాహుటిన వచ్చేసి ఈ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం జరిగింది. ఈ ఒక విగ్రహం ఏర్పాటు వెంట ఎవరి హస్తం ఉందని తెలుపాలని దళిత వర్గాలు అందరూ ధర్నాకు దిగారు. దళితులంతా ఏకమై మహేశ్వరం పోలీస్ స్టేషన్ ముందు ధర్నాలో పాల్గొని శివాజీ విగ్రహం పెట్టడం వెనుక ఎవరున్నారు మాకు తెలియాలని పట్టుబట్టి కూర్చోవడం జరిగింది, అలాగే శివాజీ విగ్రహం పెట్టడం మాకు ఎలాంటి అభ్యంతరం లేదు కాకపోతే బాబు జగ్జీవన్ రావు, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాలు ఉన్న వారి పక్కనే పెట్టడం ఏంటి అని ప్రశ్నించారు. శివాజీ విగ్రహాన్ని పెట్టండి మహేశ్వరంలో కానీ జగ్జీవన్ రామ్ ప్రక్కన అంబేద్కర్ ప్రక్కన పెట్టకుండా మరి ఎక్కడైనా పెట్టండి వారికి మా సహాయ సహకారాలు అందిస్తామని ఆర్థికంగా మేము కూడా సహాయం చేస్తామని ముందుండి విగ్రహం పెట్టడానికి కృషి చేస్తామని తెలిపారు. కానీ రాత్రికి రాత్రి ఎవరు పర్మిషన్ లేకుండా గ్రామపంచాయతీ అలాగే పోలీసువారి పర్మిషన్ తీసుకొని పెట్టాలని తెలియజేశారు, ఇందులో భాగంగా శివాజీ విగ్రహం పెట్టిన నాయకుల దగ్గరికి పోలీస్ బృందం వెళ్లి మీరు చేసిన పని చాలా తప్పు అని వెంబడే ఆ విగ్రహాన్ని అక్కడ నుండి తీసి వేరే దగ్గర పెట్టాలని తెలియజేశారు. ఈ విషయంలో హిందూ సంఘాలు బిజెపి నాయకులు తగ్గేది లేదు అని తెలిపారు. మీరు ఇలా ప్రవర్తిస్తే మీపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, పోలీసులు నాయకులకు తెలియజేశారు. ఒకానొక దశలో మహేశ్వరం పోలీసులు లాఠీ చాట్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. బిజెపి సీనియర్ నాయకులకు పోలీసులు సర్దు చెప్పడంతో చెప్పడం మీ అక్కడినుండి విగ్రహం తీస్తాం కానీ మాకు తొందరలోనే న్యాయం జరిగేలా చూడండి శివరాత్రి బ్రహ్మోత్సవ లు ఉండడంవల్ల మేము ఎలాంటి ఘర్షణలు చేయొద్దని, మహేశ్వరం మండల కేంద్రంలోని ఈనెల 20వ తేదీన మా నాయకుల సమావేశంలో మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది ఆ తర్వాత మేము ఎక్కడ స్థలం చెప్తే గ్రామపంచాయతీ అలాగే పోలీస్ పర్మిషన్ తీసుకొని పెద్దల సమక్షంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. చౌరస్తా ఏర్పాటు చేసినటువంటి శివాజీ విగ్రహాన్ని తీసుకు వెళ్లడం జరిగింది. 20వ తేదీన గ్రామ పంచాయతీ బావ పెద్దలు అన్ని పార్టీల రాజకీయ నాయకుల సమక్షంలో శివాజీ విగ్రహాన్ని ఎక్కడ పెట్టాలని ఒక నిర్ణయం తీసుకొని అక్కడ శివాజీ విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేద్దామని అందరి ఆమోదంతో సమస్యలను పరిష్కారం చేశారు. 20వ తేదీన అందరి నిర్ణయం వరకు శివాజీ విగ్రహాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేస్తామని హిందూ సంఘాల బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు, గ్రామస్తులు, అఖిలపక్ష నాయకులు కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్ లను రద్దు చేయాలని నిరసిస్తూ ధర్నా



**తలకొండపల్లి ఫిబ్రవరి12 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త కార్మిక చట్టాలు,భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ రైతు సంఘాలు,కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు సిఐటియు నాయకులు పి.నరసింహ అధ్యక్షతన వామపక్షాల ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రములో గురువారం ధర్నా నిర్వహించారు.తలకొండపల్లి సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో అమాలి,భవన నిర్మాణ కార్మిక,ఆశ వర్కర్ల,మధ్యాహ్న భోజన,గ్రామపంచాయతీ వర్కర్స్,కెవిపీఎస్ సంఘాల ఆధ్వర్యంలో గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలోని రహదారి వెంబడి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు.ఈ సమ్మెకు మద్దతు తెలుపుతూ ముఖ్యఅతిథిగా పాల్గొన్న కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ చెన్నయ్య మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక,రైతు ప్రజా వ్యతిరేక నినాదాలతో హక్కులను హరించేస్తుందని మండిపడ్డారు.ఫ్లోర్ లెవెల్ వేతనం పేరుతో రూ.170 మాత్రమే నిర్ణయించడం పట్ల పని దినం స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.అంగన్వాడి,ఆశ,మధ్యాహ్నం భోజనం,ఉపాధి హామీ నేషనల్ హెల్త్ మిషన్ వంటి పథకాలలో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించకపోవడం పట్ల వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ధ్వజమెత్తారు.దేశవ్యాప్తంగా భవిష్యత్తులో జరగబోయే సార్వత్రిక సమ్మెలో తెలంగాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మరియు ప్రజాసంఘాల,వ్యవసాయ కార్మిక సంఘాల నేతలకు పిలుపునిచ్చారు.కార్పొరేటు కంపెనీలకు ప్రభుత్వ ఖనిజ సంపద దోచి పెట్టే నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు.పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కార్మిక హక్కులను అరిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం పట్ల మండిపడ్డారు.12 గంటల పని విధానాన్ని తెస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వమని ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు.విద్యుత్తు సవరణ బిల్లును వ్యతిరేకించాలి కోటి మంది సంఘటిత కార్మికులకు,కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఇఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కార్మిక రక్షణ చట్టం తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొమ్ము చెన్నయ్య,సిఐటియు నాయకులు కావాలి సాయిలు,తలకొండపల్లి ఆశా వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు నిర్మల ,శిరీష,గట్టుఇప్పలపల్లి ఆశ వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు కవిత,సుజాత, మరియు అమాలి కార్మిక సంఘం నాయకులు అధ్యక్షులు లక్ష్మయ్య,కార్యదర్శి రమేష్,మల్లయ్య,యాదయ్యమధ్యాహ్న భోజనం సంఘం అధ్యక్షులు రమాదేవి,కార్యదర్శి మంజుల భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజమౌళి లక్ష్మయ్య ,కుమార్,రమేష్,మల్లేష్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**మండల కేంద్రంలో దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మె**

**గ్రామపంచాయతీ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ**

**కదం తొక్కిగళం విప్పిన అన్ని వర్గాల కార్మికులు**



**యాచారం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మెలో మండలంలోని అన్ని వర్గాల కార్మికులు కదం తొక్కిగళం విప్పారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో గురువారం మండల కేంద్రంలో సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో ఆ నాయకులు గ్రామపంచాయతీ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం రాస్తారోకోతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడారు. 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ శక్తులకు లాభసాటిగా ఉండేలా గత ఏడాది నవంబర్ 21న లేబర్ కోడ్ లు అమల్లోకి తెచ్చిందని విమర్శించారు. ప్రధానంగా లేబర్ కోడ్లతో దాదాపు సంఘటిత, అసంఘటిత 40 కోట్ల మంది కార్మికుల జీవితాలు చిద్రమయ్యేలా చట్టాలను మారుస్తుందన్నారు. లేబర్ కోడ్ లు ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్, ప్రసూతి ప్రయోజనాల వంటి అన్ని ప్రయోజనాలను మింగేస్తున్నారని విమర్శించారు. భవన ఇతర నిర్మాణ కార్మికులకు పని భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులో పేర్కొన్న పథకాలు ఎలా లభిస్తాయని అంశంలో లేబర్ కోడ్ లలో నిర్దిష్టమైన ప్రస్తావనే లేదని విమర్శించారు. ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న వారిని కనీస కార్మికులు గా కూడా గుర్తించడం లేదని విమర్శించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకానికి సరైన బడ్జెట్ కేటాయించకుండా మహాత్మా గాంధీ పేరున ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి వికాస్ జి రాంజీ పేరు పెట్టాలన్న ఆలోచన చాలా దుర్మార్గమైన ఆలోచన అన్నారు. వెంటనే వికాస్ జి రాంజీ పేరును వెంటనే రద్దుచేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో కొనసాగించాలని ఆ పథకానికి సరైన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం వెంటనే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులు కర్షకులు కలిసి దేశవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అలంపల్లి జంగయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విప్లవ్ కుమార్, మాజీ సర్పంచ్ భాషయ్య, మాజీ ఉపసర్పంచ్ జగన్, ప్రజాసంఘాల నాయకులు పిరాటి వెంకటయ్య, బాల్రాజ్ సత్యం, బర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# అసంఘటిత రంగ కార్మికులకు 5000 పింఛన్ ఇవ్వాలి

**--జగదీర్ గుట్టలో సార్వత్రిక సమ్మెలో ఐఎన్టీయూసీ నేత గూడ ఐలయ్య గౌడ్ డిమాండ్**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి)** అసంఘటిత భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అసంఘటిత రంగ కార్మికులకు 5000 పింఛన్ ఇవ్వాలి సార్వత్రిక సమ్మెలో ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ డిమాండ్ జగదీర్ గుట్టలో జాతీయ కార్మిక సారసత్వీక సమ్మె సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల అడ్డపై వందలాదిమంది కార్మికులు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాజరైన ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న అసంఘటిత రంగ కార్మికులు భవన నిర్మాణ కార్మికులకు యూపీఏ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ యూపీఏ చైర్మన్గా ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు వామపక్షాల పార్టీల బలంతో కాంగ్రెస్ పార్టీ భారతదేశంలో ఉన్న కోట్లాది అసంఘటిత రంగ కార్మికులు భవనిర్మాణ కార్మికులు ఒక ప్రత్యేక చట్టం ఉండాలని దేశవ్యాప్తంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుపేదలకు తినడానికి తిండి దొరకాలని పని దొరకాలని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి ప్రజల పక్షాన నిలబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు భారతదేశంలో బహుళ ప్రాజెక్టులను పరిశ్రమలను స్థాపించి కోట్లాన్మంది కార్మికులకు ఉపాధితోపాటు కార్మికుల హక్కుల కోసం చట్టాలు తెచ్చి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు భాగాలుగా విభజించి కార్పొరేట్ సంస్థలకు అమెరికా పెట్టుబడులకు మన భారతదేశాన్ని తాకట్టు పెడుతుందని వ్యవసాయ రంగంలో కూడా అమెరికా జోక్యం ఏందని అన్నారు ట్రంపు అంటే మోడీ మోడీ అంటే ట్రంప్ గా భారతదేశ సార్వభౌమత్వాన్ని తాకట్ట

## ఎన్నికల వ్యయ ఖాతాల రీకన్సిలియేషన్ సమావేశం





**చేవెళ్ల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖాతాల తుది సమర్పణ మరియు రీకన్సిలియేషన్ సమావేశం 11--03--2026 ఉదయం 10:00 గంటలకు, కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాల్, ×ఙూజ భవనం, కొంగర కళాన్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లాలో నిర్వహించబడుతుందని మున్సిపల్ కమిషనర్ వెంకటేశం తెలిపారు. అందువలన మున్సిపాలిటీ ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి అభ్యర్థి తమ ఎన్నికల ఖర్చులకు సంబంధించిన పూర్తి వివరాలు, సంబంధిత పత్రాలు మరియు ఖాతాల పుస్తకాలతో సమావేశానికి తప్పనిసరిగ హాజరుకావాలని సూచించారు.

## మహాశివరాత్రి జాతరకు పక్కా ఏర్పాట్లు చేయాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- మహాశివరాత్రి జాతర ఏర్పాట్ల పరిశీలన**



**చేవెళ్ల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** మహాశివరాత్రి జాతరకు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అధికారులకు సూచించారు. ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను గురువారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణం, రహదారి మార్గాలు, భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను పరిశీలించారు. పూజారి వామనచారి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి గ్రామ పెద్దలు మరియు స్థానిక అధికారులతో జాతర నిర్వహణపై చర్చించారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున తాగునీరు, విద్యుత్ వెలుగులు, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మరుగుదొడ్లు, స్నానాల గదులు, తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు.

## మనసురాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీ ఫేస్ 1 నూతన కమిటీకి అభినందనలు

**శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్, ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని జడ్జెస్ కాలనీ ఫేస్–1 నూతన వెల్ఫేర్ అసోసియేషన్ వారితో కలిసి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది ఈ సందర్భంగా ఎమ్మెల్యే జడ్జెస్ కాలనీ ఫేస్ –1 నూతన అధ్యక్షుడిని, కార్యవర్గ సభ్యులను సత్కరించి వారికి అభినందనలు తెలియ చేశారు కాలనీ సంక్షేమ సంఘ వారు తమ కాలనీ లో గతంలో శాసనసభ్యులు చేసిన అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం కాలనీలో ఉన్న సమస్యల గురించి,వివరించి, అట్టి సమస్యలను పరిష్కరించాలనివిజ్ఞప్తి చేసారు .వారు సానుకూలంగా స్పందించి, వెంటనే వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకు ంటానని, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియ ర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి జడ్జెస్ కాలనీ ఫేస్–1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాలగోని అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు, కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య, కోశాధికారి గాలయ్య,,ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మహిళ సంఘం భవన మంజూరుపై హర్షం



తలకొండపల్లి పిబ్రవరి12 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి ఈజీఎస్ రూ.10 లక్షల నిధులు కేటాయిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి మహిళా సమైక్య భవనం మంజూరు చేయబడింది. ఈ విషయం పట్ల రాంపూర్ గ్రామ 1వ వార్డు సభ్యులు మిద్దెల భార్గవి గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. గ్రామ మహిళలందరి మహిళా సమైక్య భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఈ భవనం వద్ద సమావేశలు,కార్యకలాపాలకు దోహద పడుతుందని మహిళలు ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. మహిళా సంఘం భవనం వద్ద తమ సొంత నిధులతో బాత్రూం నిర్మాణం చేస్తామని గ్రామ 1వ వార్డు సభ్యులు మిద్దెల భార్గవి హామీ ఇచ్చారు. ఈ విషయం పట్ల గ్రామ మహిళా సంఘం సభ్యులు,నాయకులు అభినందనలు తెలిపారు..

## సాఫ్ట్ స్కిల్స్ శిక్షణతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

### -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచన లత



**చేవెళ్ల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఆరు రోజుల సాఫ్ట్ స్కిల్స్ ప్లేస్‌మెంట్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రిలయన్స్ ఫౌండేషన్ కు చెందిన పవన్ విద్యార్థులకు కమ్యూనికేషన్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించగా, వాలెడిక్టరీలో సర్టిఫికెట్లు అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత మాట్లాడుతూ.. సాఫ్ట్ స్కిల్స్ పట్ల విద్యార్థుల అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ శిక్షణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచి ఉపాధి అవకాశాలకు దోహదపడిందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు, కవిత, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్

### మాల్ లైఫ్ స్టార్ హాస్పటల్ ఉచిత మెగా వైద్య శిబిరం

### ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

### నిర్వాహకులు పోలేపల్లి వినోద్ కుమార్




**యాచారం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల ఆరోగ్య భద్రతా దృష్ట్యా గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని మాల్ లైఫ్ స్టార్ ఆసుపత్రి నిర్వాహకులు పోలేపల్లి వినోద్ కుమార్ చెప్పారు. మేడిపల్లి నక్కర్తలో గురువారం మాల్ లైఫ్ స్టార్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ పాల్గొని ప్రారంభించారు. వైద్య శిబిరంలో దాదాపు 100కు మంది పైగా పాల్గొని బీపీ షుగర్ ఇతర సాధారణ జబ్బులకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల నిర్ధారణ మేరకు ఉచిత మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. గ్రామాల్లో వైద్యం చేయించుకోలేని పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మున్ముందు ఆసుపత్రి యాజమాన్యం వైద్య సేవల్ని మరింత విస్తృతం చేయాలని కోరారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయడం సంతోషమన్నారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి నిర్వహకులు వినోద్, వైద్య బృందంతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మోడీ తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికులకు యమ శాపంగా మారాయి

### -కార్మికులందరి పర్మినెంట్ చేయాలి

### -కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలి

### -రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** మోడీ తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికులకు యమ శాపంగా మారాయి అని రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అరంగర్ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోని నేడు ఉత్పత్తి చేసుకోండి లాభాలు పొందండి మన దేశ పెట్టుబడుదారులకు అప్పనంగా మన దేశ నాయకులు నాడు పీవీ నుండి నేటి దేశ ప్రధానమంత్రి మోడీ వరకు ఎగుమతులు చేసుకోండి లాభాలు పొందండి అని పెట్టుబడుదారులకు అప్పనంగా ఈ యొక్క కోడలు అమలయ్యే విధంగా తీసుకురావడం జరిగిందన్నారు. కీలకమైన సేవారంగం ఎగుమతులు సైతం 2024 కంటే 2022 డిసెంబర్ నాటికి దిగజారాయి దాని ఫలితమే ఐటీ సెక్టార్ కార్మికులను తొలగింపు జరుగుతుందని అన్నారు. ఈ సంక్షోభ దశలో తమ లాభాలు తగ్గిపోకుండా ఉండాలంటే కార్మికులపై దాడు చేయడమే పెట్టుబడిదారుల ముందున్న ఏకైక మార్గం. నరేంద్ర మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకురావడం అన్నారు. దేశంలోని మోడీ సర్కార్ పెంచిన వర్గ దాడిలో కోడ్స్ కీలకమైనవి ఉపాధి హామీ చట్టాన్ని ధ్వంసం చేసిందని, మూడు రైతుల నల్ల చట్టాన్ని దొడ్డిదారిలో మళ్లీ తెచ్చే పనిలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. విత్తన చట్టం దానిలో ఒకటి కష్టజీవులందరిపై కసిగా దాడి సాగుతుందని పేర్కొన్నారు. మన దేశంలో కార్మిక వర్గం సంఘటితమవడం మొదలుపెట్టి దాదాపు 150 ఏండ్లు. ఏ చట్టాలు లేకముందే కార్మికులు సంఘటితమయ్యారు. ప్రాణ త్యాగాలను అర్పించి పోరాడి సాధించుకున్న చట్టాలు అని అన్నారు. స్వాతంత్ర్యనంతరమే ఫ్యాక్టరీ చట్టం (1948)ద్వారా ఎనిమిది గంటల పని అమలులోకి వచ్చిందని,మన దేశ కార్మిక వర్గం చేసిన నిరంతర పోరాటాల ఫలాలు మన దేశ కార్మిక చట్టాలు, స్వతంత్ర భారతావనిలో వచ్చిన కార్మిక చట్టాలన్నీ ఆ పోరాట ఫలితాలే ప్రభుత్వాల బిక్ష కాదని మండిపడ్డారు. రాష్ట్రంలోనే మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేవరకు కనీస వేతనం కాంగ్రెస్ ప్రభుత్వం 26వేల రూపాయలు అమలు చేయాలని అన్నాయి. అన్ని రంగాల్లో పనిచేసే కార్మికుల సమస్యల మీద ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చందు, జగన్, శంకర్, విక్రమ్, రాజు, ఈశ్వర్, ప్రకాష్, సురేష్, వెంకటేష్, శేఖర్, బాబు, చంద్రమోహన్, గోపాల్, చాణక్య, మహేందర్, సాయిలు, ఏ రాజు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహా ర్యాలీగా కందుకూర్ చౌరస్తాలో నిరసన సభ

### -వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగళ్ల కుమార్

### -సిఐటియు మండల నాయకులు శేఖర్






**మహేశ్వరం, ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి)** కేంద్ర కార్మిక సంఘాలు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ,ఇచ్చిన పిలుపుమేరకు కందుకూర్ మండల కేంద్రంలో వందలాదిమంది కార్మికులు సభ జరుపుకొని మహా ర్యాలీగా కందుకూర్ చౌరస్తాలో నిరసన సభ జరిగింది . వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగళ్ల కుమార్ సిఐటియు మండల నాయకులు శేఖర్ అధ్యక్షతన ఈ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా రాష్ట్ర కార్యదర్శి కవిత రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామచంద్ర మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అత్యంత ప్రమాదకరమైన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు తెచ్చి కార్మిక వర్గంపై యుద్ధం చేస్తుందని, మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని దివాలా తీయించడానికి, కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి, ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరించడానికి, బ్యాంకులను కుదించడం, ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ బహుళ జాతి కంపెనీలను ఆహ్వానించి దేశ సంపాదన మొత్తం విదేశాలకు కట్టబెట్టడానికి, ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాడని, ఎనిమిది గంటల పనిని పెంచడం, కనీస వేతనాలు లేకుండా యాజమాన్యాలు మోసం చేయడానికి, సంఘం పెట్టుకునే హక్కులు ,పోరాడే హక్కులు ,భేరసారాల హక్కులు హరిస్తున్నాడని, బ్రిటిష్ వాడిచ్చిన సమ్మె హక్కు, సంగం పెట్టుకునే హక్కును కూడా కాలరాయడాన్ని, ఉద్యోగ కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సమ్మె దేశభక్తి పూరితమైన సమ్మె అని కొనియాడారు. ఈ సమ్మెలో 35 కోట్ల మంది కష్టజీవులు పాల్గొన్నారని, జిల్లాలో పలు పరిశ్రమలు బ్యాంకులు షాపింగ్ మాల్లు ఇతర వాణిజ్య సంస్థలు మూతపడ్డాయని సుమారు 50 కోట్ల రూపాయలు నష్టపోయారని, పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు ,విదేశీ బహుళ జాతి కంపెనీలకు లాభాలు చేకూర్చడమే ధ్యేయంగా లేబర్ కోడ్లు తెచ్చాడని, మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా 14 గంటలు పని బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెచ్చాడని, సంఘం లేకుండా చేయడము, పోరాడే హక్కులు నిర్వీర్య పరచడము ,పీఎఫ్, ఈఎస్ఐ ,బోనసు, గ్రాటిటీ ,పెన్షన్లపై దాడి చేయడము అత్యంత దుర్మార్గం అన్నారు. 18000 వేలు వేతనం పొందే వారిని కార్మికుడుగా గుర్తించకుండా, సూపర్వైజర్ గా అర్థం మార్చాడని, దీనిని తీవ్రంగా ఖండించారు. ఇన్సూరెన్స్ రంగశీ ల్లో ,బ్యాంకు రశీగశీ ల్లో ప్రైవేటు బ్యాంకులు, ప్రైవేట్ భీమా కంపెనీలను విస్తృతంగా ప్రవేశపెట్టాడని, మరోవైపున ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరిస్తూ నిర్వీర్య పరుస్తున్నారని, ఎల్ఐసి ,పోస్టల్ టెలికం ,రైల్వే విద్యుత్తు, బొగ్గు చబురు, విమానయానం తదితర వాటిల్లో ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్నదని వారు తీవ్రంగా మోడీ గవర్నమెంట్ ను విమర్శించారు . మోడీ గో బ్యాక్ ,బిజెపి డౌన్ డౌన్ ,బిజెపి పాలసీలు వెనక్కి తీసుకోవాలనీ, లేబర్ కోట్లు రద్దు చేయాలని విబిజి రాంజీ చట్టాన్ని ప్రసాదించాలని విత్తన సవరణ బిల్లును వెలికి తీసుకోవాలని ఇన్సూరెన్స్ లో విదేశీ పెట్టబడులను ఉపసంహరించాలని కార్మిక ఉద్యోగులు పెద్ద పెట్టునా నినాదాలు చేశారు. అంగన్వాడీ టీచర్లను ఇబ్బంది పెట్టడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సర్పంచులకు అప్పజెప్పడం మంచిది కాదన్నారు అలాగని ప్రీ ప్రైమరీ అంగన్వాడి టీచర్లకు అప్పచెప్పు కనీస వేతన 26,000 ఇవ్వాలని అన్నారు ఆశ కార్యకర్తలకు చాలీచాలని జీతాలతోటి పూట గడవక ఇబ్బందులు పడుతుంటే ఇప్పటికీ కొంతమందికి పారతోషకాలు ఇచ్చి కొంతమందికి ఇవ్వకపోవడం విడ్డూరమని అన్నారు గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు రాక ఇప్పటికీ రెండు నెలలు అవుతా ఉన్నది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవిత వేతనాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు లేబర్ కోడ్స్ ను విరమించుకోవాలి లేనియెడల రాబోయే కాలములో దేశంలో ఉన్న కార్మిక సంఘాలు ఏకమై కేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర నాయకుడు బుట్టి బాలాజ సత్తన్న సుమతి అండాలు శ్రీలత కే శ్రీను ప్రభావతి ఏసు కృష్ణ పి యాదయ్య ఎస్ రాములు యు సాయిలు ఎస్ఎఫ్ఐ సిద్దు యుటిఎఫ్ నాయకుడు బుగ్గ రాములు ఫ్యాబ్సిటీ రైతు నాయకులు రాజు నాగేష్ ప్రశాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షులు పి యాదయ్య శ్రీను యాదయ్య కార్మికులు కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# 25 కోట్ల బిల్లులు చెల్లిస్తారా? రాజీనామా చేస్తారా?

**మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ని నిలదీసిన పాల సేకరణ చైర్మన్లు**

**ఎండి లింగారెడ్డి, డైరెక్టర్ రామ్ రెడ్డి వారించిన తగ్గేదేలే**

**అప్పుల ఊబిలో కూరుకుపోయిన మదర్ డైరీ సంస్థ చైర్మన్ కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారంటూ ఆరోపణలు**



Gudipati Madhusudhan Reddy
From : 01-10-2024 to 31-12-2025

| SL.No. | Farm Name | Qty. | Rate | Amount |
|---|---|---|---|---|
| 1 | Yashoda Agro Foods | 977453 | 0.50 | 488727 |
| 2 | Sri Sai Venkateshwara | 1000089 | 0.30 | 300027 |
| 3 | Raj & Raj (Purchaser) (CM, BM, SM) | 2094222 | 0.50 | 1047111 |
| 4 | Raj & Raj (Sales) (CM, SM) | 2974431 | 0.50 | 1487216 |
| 5 | Nellore Vijaya (CM, SM) | 921832 | 0.50 | 460916 |
| 6 | Skim Milk Powder | 192000 | 5.00 | 960000 |
| 7 | Richi Distributor (15 Months) | 350000 | 15 | 5250000 |
| 8 | Raj & Raj Distributor (15 Months) | 150000 | 15 | 2250000 |
| 9 | Naivedhini CM | 278026 | 0.25 | 69507 |
| 10 | Sri Priya (CM & SM) | 536739 | 0.30 | 161022 |
| 11 | Sri Sai Baba (Butter) | 292860 | 2.80 | 885720 |
| 12 | Tanker Repair | | | 100000 |
| 13 | Bhongir IMT Repair | | | 100000 |
| 14 | Gayathri Packing (Curd Buckets) | | | 150000 |
| 15 | Manasa Sarovaram (Film) | | | 70000 |
| 16 | Chemicals | | | 80000 |
| 17 | Fire Wood | | | 100000 |
| 18 | Tanker Repair | | | 20000 |
| 19 | Plaster Films | | | 80000 |
| 20 | Raj Packaging (Films) | | | 80000 |
| 21 | Boiler Repair | | | 100000 |
| 22 | Employees 58 to 61 (Court Case Raj & Raj) Pending Payment | | | 1000000 |
| 23 | Election Karchu (8 Lakhs + 2 Lakhs) | | | 1000000 |
| | | | Total | 15830244 |





**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ కుంట్లూరు మదర్ డైరీ పాలకవర్గం కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడంతో మదర్ డైరీ సంస్థ పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాల గ్రామ పాల సేకరణ సహకార యూనియన్ చైర్మన్లు మదర్ డైరీ పాలకవర్గంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం మదర్ డైరీ గేటు ఎదురుగా చైర్మన్లు భారీగా తరలివచ్చి పాలకవర్గానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. గత ఐదు నెలలుగా తమకు రావలసిన 25 కోట్ల రూపాయల 10 బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని ఈ బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మేము ఇక్కడికి వచ్చి ఆందోళన చేస్తున్న చైర్మన్ స్పందించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి అక్కడకు రాకపోవడంతో మదర్ డైరీ ఎండి లింగారెడ్డి, డైరెక్టర్ రామ్ రెడ్డి అక్కడకు వచ్చి తాము సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ తీసుకోవడం జరుగుతుందని 18 లేదా 20 తేదీలో అపాయింట్మెంట్ వస్తుందని 25వ తేదీ లోపు పెండింగ్ బిల్లు చెల్లిస్తామని చెప్పారు. 25వ తేదీ లోపు బిల్లులు చెల్లించకపోతే మీ పదవులకు స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తారా అంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. పాలకమండలి చైర్మన్ తో తాము మాట్లాడుతామని మాకు స్పష్టమైన హామీ లభిస్తేనే ఇక్కడి నుండి కదులుతామని భీష్మించుకు కూర్చోవడంతో ఎండి లింగారెడ్డి చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డికి కు ఫోన్ చేసి మాట్లాడించడం జరిగింది. 25వ తేదీ జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేస్తామని చైర్మన్ చెప్పారు అయినా కూడా చైర్మన్ నుండి స్పష్టమైన హామీ లభించకపోవడంతో చైర్మన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము వచ్చే నెల 4వ తేదీ వరకు ఎదురు చూస్తామని తమ బిల్లులను చెల్లించకపోతే పాలకవర్గాన్ని గద్దె దింపడం తధ్యమని అన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన దొంతిరి సోమిరెడ్డి మాట్లాడుతూ మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి సుమారు 15 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారంటూ అందుకు సంబంధించిన ఒక పేపర్ ను వాళ్లు చూపించారు. తాము పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఆందోళన చేస్తే చైర్మన్ తన పదవికి రాజీనామా చేసిన తర్వాత మూడు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని, మరో 9 కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వాల్సి ఉండగా అతడిని బెదిరించి చైర్మన్ పదవి నుండి దించడం జరిగిందన్నారు. మా పాడి రైతుల నుండి పాలు సేకరించి బిల్లులు చెల్లించడం లేదని, ఆంధ్ర నుండి పాలు కొనుగోలు చేసి వారికి మాత్రం బిల్లులు చెల్లిస్తున్నారని మాకు రావలసిన బిల్లులు ఎందుకు పెండింగ్ లో పెడుతున్నారని వారు మండిపడ్డారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం తుమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బెల్లి లింగస్వామి యాదవ్ మాట్లాడుతూ తాము గత 25 సంవత్సరాలుగా సంస్థకు పాలు సరఫరా చేస్తున్నామని ఏ రోజు కూడా తమకు బిల్లుల విషయంలో అవకతవకలు ఏనాడూ ఎదురు కాలేదన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఆరుగురు డైరెక్టర్లు ఖాళీ అయినప్పుడు క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ఉమ్మడి నల్లగొండ రంగారెడ్డి జిల్లాలకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలు క్యాంపుకు వచ్చి ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిందని తాము పాడి రైతుల పక్షాన ఉంటామని, సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి 30 కోట్ల రూపాయలు పూడ్చుతామని తమకు స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందని, ఆ తరువాత ముగ్గురు డైరెక్టర్లు ఖాళీ అయినప్పుడు మా వైపు ఎవరు కూడా చూడలేదు అన్నారు. అందుకే తాము కారు కాల్చి వాత పెట్టాలని భావించి క్యాంపు లో ఉండి కూడా బయటి వ్యక్తులను గెలిపించుకున్నామన్నారు. తమ 25 కోట్ల రూపాయల బిల్లులు చెల్లించే వరకు తమ ఆందోళన ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన గ్రామ పాల సేకరణ సహకార సంఘం చైర్మన్ లు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవంలో పాల్గొన్నమాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వర ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ 62వ డివిజన్ పరిధిలోని వెంకటాపూర్ కొత్తపేట్ ఇరు గ్రామాల సరిహద్దుల్లో గల అతి పురాతనమైన శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం సన్నిధిలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి మొదటి వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి హాజరయ్యారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవ సందర్భంగా రాజశ్యామల సహిత మహా చండీ హోమం, శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం, అలాగే భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. భక్తులందరికీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని హృదయపూర్వకంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జిట్టరాజు, దండు శ్రీనివాస్ ముదిరాజ్, తోట్ల శ్రీనివాస్, పురోహితులు శ్రీ బాల మల్లికార్జున శర్మ భార్గవ్ పాల్గొన్నారు. అలాగే మాజీ కార్పొరేటర్ జనగా భారతమ్మ కొమురయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, పోరెడ్డి వెంకటరెడ్డి, జెనిగా శ్రీనివాస్ యాదవ్, ఒంగేటి లక్ష్మారెడ్డి, రామిడి రామిరెడ్డి, గుండోజి రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, భీమిడి జంగా రెడ్డి, నిమ్మల నరేందర్ గౌడ్, అత్తపురం శ్రీనివాస్ రెడ్డి, కుంచేటి సాయిరాం, బొర్రా మాధవరెడ్డి, మొర కృష్ణ, మున్నా, హరి గౌడ్, అరవింద్ గౌడ్, లోకసాని కొండల్ రెడ్డి, కడారి అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ధ్యానం ద్వారా మంచి ఆరోగ్యం సాధ్యం -- జంపన ప్రతాప్



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి నూతన్ కాలనీలోని బ్రహ్మకుమారి రాజయోగ మెడిటేషన్ సెంటర్‌లో నిర్వహించిన 90వ త్రిమూర్తి శివ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచి ఆరోగ్యాన్ని పొందాలంటే ప్రతి ఒక్కరూ ఉదయం, సాయంత్రం రాజయోగ మెడిటేషన్ సెంటర్‌లో నిర్వహించే ధ్యాన కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ధ్యానం ద్వారా మనసుకు ప్రశాంతత, శరీరానికి ఉల్లాసం కలుగుతాయని పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడిని తగ్గించేందుకు మెడిటేషన్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమాన్ని సెంటర్ నిర్వాహకులు బహెన్ జీ ఉమా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎ. సంతోష్, ఎ. సరిత, యాదగిరి, ఎస్. బండారి పండరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో నూతన పాస్టర్స్ అసోసియేషన్ ఆత్మీయ భేటీ

**సమన్వయంతో ప్రజాసేవకు సిద్ధమని ప్రతినిధుల హామీ**



**మొయినాబాద్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా గురువారం స్థానిక అధికారులతో ఆత్మీయంగా భేటీ అయ్యారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆర్‌డీఓ, తహసిల్దార్ ఆర్. కృష్ణయ్య మరియు చేవెళ్ల సీఐ శ్రీధర్ భూపాల్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. నియోజకవర్గం అధ్యక్షుడు డప్పు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యోహాను, కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి ఐజ్జయ్య, కోశాధికారి ఐజాక్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసిన అసోసియేషన్ ప్రతినిధులు, భవిష్యత్తులో పరస్పర సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన కార్యవర్గానికి అధికారులు శుభాకాంక్షలు తెలుపుతూ, సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని సూచించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక



**బోయిన్‌పల్లి ,ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి మండలం, బాలానగర్ మండల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్‌పల్లి తాజా మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూకట్ పల్లి మండలం అధ్యక్షుడిగా రత్లావత్ గోపి నాయక్, బాలానగర్ మండలం అధ్యక్షుడిగా ఆర్. వెంకట ప్రసాద్ నాయక్ ఎన్నికైనారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులను మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్‌డీ దశరథ్ నాయక్, మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, బాలానగర్ యూత్ అధ్యక్షుడు ఆర్. గోపాల్ కలిసి శాల్వాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి డివిజన్ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవీకాలం ముగిసిన సందర్భంగా కేటీఆర్‌ను కలిసిన ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ తాజా మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మర్యాదపూర్వకంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కలిశారు. తన పదవీకాలం ముగిసిన సందర్భంగా పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముద్దం నరసింహ యాదవ్ ఈ భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ కార్పొరేటర్లతో సమావేశమై వారి సేవలను ప్రశంసిస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో చురుకుగా కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ కేడి నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేసినందుకు మొద్దు లచ్చిరెడ్డి కృతజ్ఞతలు

### బిజెపి జిల్లా నాయకులు బొమ్మ రఘురాం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి మరియు అభివృద్ధికి బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సహకరించినందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా నాయకులు బొమ్మ రఘురాం నేత మాట్లాడుతూ కార్పొరేటర్ గా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మరియు కాలనీలో అభివృద్ధికి నిరంతరం కృషి చేసినందుకు మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, ఈర్లపల్లి వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, ఎరువ వెంకటరెడ్డి, చక్రధర్ రావు, పి వెంకట్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, మంద ప్రభాకర్, గోపాల్ రావు, రాజగోపాల్ రావు, సుబ్బారావు, కాంతారావు, శంకరన్న, వెంకట హరి, భరత్లాల్ నాయక్, మరియు ఎస్ కే డి నగర్ వాసులు తదితరులు ఉన్నారు.

## జి.ఎం. అంజయ్య మెమోరియల్ హిందూ స్మశానవాటికలో సంయుక్త సర్వే



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి చిన్న తొక్కట్టలోని జీఎల్ఆర్ సర్వే నెం. 590 వద్ద ఉన్న జి. ఎం. అంజయ్య మెమోరియల్ హిందూ స్మశానవాటికలో సంబంధిత శాఖల ఆధ్వర్యంలో సంయుక్త సర్వే నిర్వహించబడింది. ఈ సర్వేలో డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీస్‌కు చెందిన అనిల్ కుమార్, కంటోన్మెంట్ బోర్డు అడిషనల్ ఇంజనీర్ రాజేశ్వర్ రావు, ఇంజినీరింగ్ సిబ్బంది, తిరుమలగిరి మండలం తహసీల్దార్ కార్యాలయానికి చెందిన సర్వేయర్ వెంకటేష్ ఎం. తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రజా ప్రతినిధులుగా మాజీ వైస్ ప్రెసిడెంట్లు జంపానా ప్రతాప్, జక్కుల మహేశ్వర్ రెడ్డి హాజరై సర్వే ప్రక్రియను పరిశీలించారు. సంబంధిత శాఖల సమన్వయంతో స్థల పరిమితులు, హద్దులు మరియు ఇతర పరిపాలనా అంశాలను స్పష్టీకరించేందుకు ఈ సంయుక్త పరిశీలన నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి వివాదాలు తలెత్తకుండా ఉండేలా సమగ్రంగా పరిశీలనలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

# కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ చట్టాలు చేసింది

- మోడీ సర్కార్ కర్షకుల సంక్షేమాన్ని తుంగలో తొక్కుతుంది
- పరిశ్రమలకు కూలీలే శ్రీరామరక్షా
- ఐ ఎన్ టి సి యు సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న
- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి




**మహేశ్వరం ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** కార్మికుల సంక్షేమాన్ని తుంగలో తొక్కి కార్పొరేట్ వ్యవస్థలకు లాభం చేసే 4 కేంద్ర చట్టాలను రద్దు చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గ ఐ ఎన్ టి సి యు అధ్యక్షుడు నడకుడ శివ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కర్షకనేత, మాజీ ఎమ్మెల్యే కె ఎల్ ఆర్ ప్రధాని మోడీపై విమర్శలు చేశారు. కార్మిక, కర్షక, కూలీలు లేనిదే పరిశ్రమలకు మనుగడ లేదని అన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన చట్టాలను ప్రధాని నరేంద్రమోడీ రద్దు చేశారని కిచ్చెన్న మండిపడ్డారు. కార్మికులు, రైతుల పొట్టకొట్టే చట్టాలను వెంటనే రద్దు చేయాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. కొత్త చట్టాలను రద్దు చేసే వరకు బీజేపీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. వీబీ జీరామ్ జీని వెంటనే రద్దు చేసి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కిచ్చెన్నగారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, ఐ ఎన్ టి సి యు నేతలు సహా వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.



# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు...

- తలకొండపల్లి-మిడ్జిల్ ప్రధాన రహదారి ఇరువైపులా చెట్లు నరికివేత
- వాల్టా చట్టానికి తూట్లు పోడుస్తున్న ప్రవేటు కంపెనీ యాజమాన్యం
- పట్టించుకోని ఉన్నాతాధికారులు



**తలకొండపల్లి ఫిబ్రవరి12 (ప్రజాజ్యోతి):** అటవీ సంపద అంతరించిపోయి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తుంటే ప్రభుత్వాలు చెట్లు పెంచే కార్యక్రమాలు గ్రీన్ తెలంగాణ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అడవులు పెంచాలనే సంకల్పంతో ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు ప్రారంభించి కోట్ల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటి వాటిని సంరక్షించడానికి ఎంతో కృషి చేస్తున్నాయి. ఈ తరుణంలో తలకొండపల్లి–మిడ్జిల్ ప్రధాన రహదారి వెంబడి రోడ్డుకు ఇరువైపులా 50 ఏళ్లకు పైబడి ఉన్న చెట్లను ప్రవేట్ యాజమాన్యం ఇష్టానుసారం చెట్లు నరికివేస్తూ తమ ప్రైవేట్ కంపెనీ బయోగ్యాస్ ప్లాంట్లు మరియు ఇతరేతర కార్యకలాపాలకు కరెంటు తీసుకపోవాలని ఉద్దేశంతో ఇలా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం చెట్లు నరికివేతకు గురి కాకుండా వాల్టా చట్టాలు తీసుకొచ్చాయి. ఈ చట్టానికి ప్రవేటు యాజమాన్యం తూట్లు పోడుస్తూ ఎక్కడికక్కడ చెట్లను నరకి వేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు వృక్షాలుగా మారి బాటసారికి నీడలు, ఆక్సిజన్ వంటివి అందిస్తుంటే కొందరు తమ ప్రైవేట్ కంపెనీకి కరెంటు తీసుకపోవడానికి ఇష్టగోష్ఠంగా చెట్లు నరికిస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకునే ఉద్దేశంతో ఇలా వ్యవహరించడం జరుగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మొక్కులు పెంచడంలో నీరుగారి పోతుందని ప్రజలు వాపోతున్నారు. చెట్లను ప్రభుత్వం కాపాడేందుకు తీసుకువచ్చిన వాల్టా చట్టానికి వ్యతిరేకంగా ప్రవేటు వ్యక్తులు కార్యకలాపాలు చేయడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం చెట్లను కాపాడడానికి తీసుకొచ్చిన చట్టాలు అమలు చేయాల్సిన అధికారులు అమలు చేయకుండా ప్రత్యేక చట్టాలు సైతం పేపర్లకు మాత్రం పరిమితం అవుతున్నాయి అని స్థానికంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి పెంచిన వృక్షాలను అక్రమార్కులు ఆదాయంగా మారుతున్నాయి. ఈ విషయంలో ఉన్నతాధికారులు ప్రైవేటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## నాచారంలో సార్వత్రిక సమ్మె ఘన విజయం

### 4 లేబర్ కోడ్ల ఉపసంహరణకు కార్మిక సంఘాల డిమాండ్..

**నాచారం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నాచారంలో విజయవంతమైందని సీఐటీయూ మేడ్చల్ జిల్లా కోశాధికారి, నాచారం ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. గణేష్ తెలిపారు. కార్మికులు స్వచ్ఛందంగా విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొనడం ద్వారా సమ్మెను జయప్రదం చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. కాంట్రాక్ట్ విధానాన్ని తగ్గించి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని, కనీస వేతనాలను పెంచాలని, సమగ్ర సామాజిక భద్రతా హామీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వి. ఎస్. బోస్ మాట్లాడుతూ కొత్త లేబర్ కోడ్ల వల్ల ఉద్యోగ భద్రత, వేతన హక్కులు, ట్రేడ్ యూనియన్ హక్కులు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. అసంఘటిత రంగం, వలస కార్మికులు తీవ్ర ప్రభావానికి లోనవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాలతో చర్చలు జరపకుండా చట్టాలను అమలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.





# ఈనెల 16 నుంచి జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలు

## -వెల్లడించిన జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి. యం,ఏ సత్తార్.



**తాండూరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన గ్రామీణ క్రీడాకారులకు రెండో విడత సీఎం కప్ పోటీలలో భాగంగా జిల్లా స్థాయి క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎం ఏ సత్తార్ ఒక్కప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (రూరల్ టు గ్లోబల్) గ్రామీణ స్థాయి, మండల స్థాయి , నియోజకవ ర్గస్థాయి, క్రీడల పోటీలు మొదటి విడతలో భాగంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. తదుపరి రెండో విడత క్రీడా పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ నెల16 నుంచి 18 వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటి రోజు ఫుట్బాల్, హాకీ, సైక్లింగ్ ,స్కేటింగ్ వంటి పోటీలకు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే 17న కిక్ బాక్సింగ్ ,కరాటే ,జూడో, బాక్సింగ్ , జిమ్నాస్టిక్స్, త్వై కాండో, యోగ , రెజ్లింగ్, పవర్ లిఫ్టింగ్, క్యారమ్స్ ,చెస్ వంటి పోటీలు స్థానిక అంబేద్కర్ భవన్ నందు నిర్వహిస్తామని చెప్పారు. అదేవిదంగా 18 న బ్యాడ్మింటన్, స్విమ్మింగ్ పోటీలు,శాస అకాడమీ నందు వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడుతాయని చెప్పారు.ఇట్టి పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులను జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకోసం జిల్లా పీడీ ప్రతాపరెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ సెల్ నంబర్ 98494 63817, పరిగి నియోజకవర్గం ఇంచార్జి పి పి .నర్సింలు సెల్ నంబర్.8247511591, తాండూర్ నియోజకవర్గం ఇంచార్జి సి అనంతయ్య సెల్ నంబర్.97015 86893, కోడంగల్ నియోజకవర్గం ఇంచార్జి అనిల్ కుమార్ సెల్ నంబర్.75696 79478 కు సంప్రదించాలని కోరారు.

# అనాధల మధ్య ఆనందోత్సవం... హెల్ప్ ఆల్ సొసైటీ ఆశ్రమంలో వార్డు మెంబర్ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**మోమిన్పేట్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి** సమాజానికి సేవ చేయడమే నిజమైన వేడుక అని చాటిచెప్పుతూ పంచలింగాల గ్రామ వార్డు మెంబర్ విజయ్ కుమార్ తన జన్మదినాన్ని హెల్ప్ ఆల్ సొసైటీ అనాధ ఆశ్రమంలో సాదాసీదాగా కానీ హృద్యంగా జరుపుకున్నారు. అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి, వారికి ఆహార పదార్థాలు పంపిణీ చేసి, ఆశ్రమంలోని వారితో సమయం గడిపారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ, "తన జన్మదినాన్ని అనాధ పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, వారి చిరునవ్వుల్లోనే నిజమైన సంతోషం దాగి ఉందని" అన్నారు. భవిష్యత్తులో కూడా సామాజిక సేవా కార్యక్రమా ల్లో ముందుండి పాల్గొంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచలింగాల గ్రామ సర్పంచ్ మహేందర్, ఇతర వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొని విజయ్ కుమార్కు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవా దృక్పథంతో జరుపుకున్న ఈ వేడుక గ్రామంలో ఆదర్శంగా నిలిచింది.అనాధల పట్ల ప్రేమాభిమానాలు చూపిస్తూ జరిపిన ఈ కార్యక్రమం అందరి హృదయాలను హత్తుకుంది.




# ఘనంగా దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



**యాచారం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** కొత్తపల్లి గ్రామం లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఉదయం దేవాలయంలోని శ్రీరామ, సీత,లక్ష్మణ ఆంజనేయస్వామి, అన్నపూర్ణ దేవి, విశ్వనాథ స్వామి కి అభిషేకం చేసి వారికి విశేష అలంకరణ, మహామంగళహారతి సమర్పించారు. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో, పుష్పాలతో సుందరంగా అలంకరించబడింది. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా పురోహితులు ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హోమము తదుపరి శాంతి కళ్యాణం చేసి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. గ్రామానికి చెందిన మహిళలు శ్రీ రామ పరివారానికి ముప్పై తులాల వెండి కిరీటాలు సమర్పించారు. అనంతరం అన్నపూర్ణ దేవికి వడిబియ్యం పోసి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి



**మర్పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని యూనియన్ బ్యాంక్ సిబ్బంది సూచించారు, మండల కేంద్రంలోని కోట మర్పల్లి గ్రామంలో సర్పంచ్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు డ్వాక్రా సంఘాల సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది మాట్లాడుతూ,,,, బ్యాంక్ ఖాతాదారులు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు.సైబర్ నేరగాళ్లు ఎటు నుంచి ఏ మార్గాన వస్తున్నారో తెలియడం లేదు ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఆన్లైన్ లావాదేవీలు జరుపుతున్నారు కావున నేరగాళ్ల సంఖ్య పెరుగుతుంది కావున మీ యెక్క ఖాతా విషయంలో మీరు జాగ్రత్తగా ఉంటే నేరగాళ్లను అరికట్టవచ్చు. ఈ కేవైసీ ని తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు, బ్యాంకు ఖాతాదారులు అపరిచితులతో ఆన్ లైన్ లావాదేవీలు మరియు గుర్తు తెలియని వ్యక్తులకు ఓటిపిలు చెప్పకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్ల రెడ్డి, బ్యాంక్ మేనేజర్ రమేష్,బ్యాంకు సిబ్బంది శాస్త్రి,లక్మణ్ ,మాజీ సర్పంచ్ విజయలక్ష్మి రచయ్య,ఖాతాదారులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బారస గ్రామ అధ్యక్షునికి జన్మదిన వేడుకల వెల్లువ



**ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12:** మండల కేంద్రంలోని బుచన్ పల్లి గ్రామంలో బారస గ్రామ అధ్యక్షుడు ఆకుల యాదగిరికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయ దయాకర్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత



**యాలాల్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి** యాలాల్ మండలం పరిధిలోని అగ్గనూర్ గ్రామ శివారులోని కాగ్న వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను యాలాల ఎస్ఐ విట్టల్ రెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి పట్టుకున్నారు.పట్టుబడిన ట్రాక్టర్లు ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు అగ్గనూర్ గ్రామానికి చెందిన శేఖర్ సద్దాం లకు చెందినవిగా గుర్తించారు.ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయబడింది.ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని యాలాల్ ఎస్ఐ విఠల్ రెడ్డి హెచ్చరించారు. తాండూర్ నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు.